# ప్రెస్ నోట్.

RGUKT NSS UNIT 2 ఆధ్వర్యంలో నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో జరుగుతున్న వారం రోజుల NSS SPECIAL CAMP లో ఈ రోజు ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి IIIT నూజివీడు డైరెక్టర్ డి సూర్యచంద్రరావు గారు, నూజివీడు మార్కెట్ యార్డ్ చైర్మెన్ కాపా శ్రీనివాసరావు గారు, MPTC సాంబశివరావు గారు IIIT NSS coordinator డా. ఓ శ్రీహరి హాజరయ్యారు. Unit -2 nss volunteers వారం రోజుల నుండి గ్రామంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ వారం రోజులు స్వచ్ఛ భారత్, వనం- మనం, నీరు చెట్టు, నీరు ప్రగతి, దోమలపై దండయాత్ర, మొదలైన సేవా కార్యక్రమాలు చేశారు,

నూజివీడు మార్కెట్ యార్డ్ చైర్మెన్ కాపా శ్రీనివాసరావు గారు, మాట్లాడుతూ iiit nss volunteers సేవలను కొనియాడారు. రావిచర్ల గ్రామం ఏ విధంగా ఆదర్శ గ్రామంగా తయారయిందో వివరించారు. డైరెక్టర్ ఆచార్య డి సూర్యచంద్రరావు గారు మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక భాద్యత ఉండాలని, చదువుతో పాటు, ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న విద్యార్థులను అభినందించారు. NSS coordinator డా. ఓ శ్రీహరి మాట్లాడుతూ ఇది ఈ సంవత్సరం ఇది మొదటి క్యాంప్ అని, ఇలా మరో 9 దత్తత గ్రామాలలో త్వరలో nss special camp చేస్తామని, unit 2 volunteers ను programme officer వి. స్రవంతి అభినందించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా తీవ్రవాదుల దాడిలో అమరులైన వీరజవాన్లకు nss volunteers ఆ గ్రామంలో సేకరించిన విరాళాలు 8,000 ను కాపా శ్రీనివాసరావు గారు చేతుల మీదుగా IIIT డైరెక్టర్ ఆచార్య డి సూర్యచంద్రరావు గారికి అందచేశారు. తర్వాత జరిగిన సంస్కృతిక కార్యక్రమాలతో volunteers అందరినీ అలరించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆచార్య డి సూర్యచంద్రరావు, నూజివీడు మార్కెట్ యార్డ్ చైర్మెన్ కాపా శ్రీనివాసరావు, . NSS coordinator డా. ఓ శ్రీహరి, MPTC సాంబశివరావు గ్రామ పెద్దలు, ఎన్ఎస్ఎస్ unit 2 volunteers , programme officer వి. స్రవంతి పాల్గొన్నారు.